పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 20 : నల్లగొండ పట్టణంలోని 7 వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు కూరెళ్ల రమణాచారి సతీమణి సువర్ణ మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆమె భౌతిక దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని 11 వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతర మర్రిగూడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రి మల్లేశ్ తండ్రి మర్రి వెంకటయ్య మృతి చెందడంతో సంతాపం ప్రకటించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయకులు మారగోని గణేశ్, ఐతగోని యాదయ్య, మెరుగు గోపి, వివేక్, దండంపల్లి సత్తయ్య, యుంగంధర్‌రెడ్డి, కంకణాల వెంకట్‌రెడ్డి, బొజ్జ వెంకన్న, గోవిందర్‌రెడ్డి, కిరణ్, రవి, యాదయ్య, శంకర్, రాజు, బొజ్జ ఖతర్నాక్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

● డీంహెచ్ఓ శ్రీనివాస్

శాలిగౌరారంలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

శాలిగౌరారం, సెప్టెంబర్ 20 : వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన అకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన పరిసరాలు, రికార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో అలసత్వం చేయకూడదన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, వైద్య సిబ్బంది ఉన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి

● మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

క్లాక్‌టవర్ సెంటర్‌లో పార్క్‌ను క్లీన్ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

నీలగిరి, సెప్టెంబర్ 20 : తడి, పొడిచెత్తను పారిశుధ్య వాహనాలకు వేర్వురుగా అందించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో పార్క్‌ను , ప్రకాశంబజార్‌లోని కూరగాయాల మార్కెట్‌ను క్లీన్ చేయించారు. శానిటేషన్‌పై ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. మటన్, చికెన్ దుకాణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొద్దన్నారు. మటన్, చికెన్ దుకాణాదారులు చెత్తను డమ్ముల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, సీహెచ్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలి : డీపీఓ

శాఖాపురంలో రైతులతో మాట్లాడుతున్న డీపీఓ శ్రావణ్ కుమార్

నిడమనూరు, సెప్టెంబర్ 20 : వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న చేయూతను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ యూరియా విక్రయ కేంద్రాన్ని, వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వల రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం శాఖాపురంలో పంటల సర్వేలో భాగంగా పంట పొలాలను పరిశీలించారు. వరికి మద్దతు ధర, బోనస్ అంశంపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. ఆయన వెంట ఏఓ మునికృష్ణయ్య, నిడమనూరు క్లస్టర్ ఏఈఓ డి.విజయచంద్ర, ముప్పారం క్లస్టర్ ఏఈఓ జి.క్రాంతికుమార్, రైతులు వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి న్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

లక్ష్మణ్(ఫైల్)

పెద్దవూర, సెప్టెంబర్ 20 : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి లక్ష్మణ్ ద్విచక్ర వాహనంపై హాలియాకు వెళ్తుండగా లింగంపల్లి దాటగానే ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా వచ్చి లక్ష్మణ్ బైకును ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మిర్యాలగూడ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లక్ష్మణ్ మృతి చెందాడు. లక్ష్మణ్ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కడుపునొప్పి భరించలేక మహిళ ఆత్మహత్య

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో ఓ మహిళ కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. వెల్లటూరు గ్రామానికి చెందిన రౌతు కొండల్‌కు హుజూర్‌నగర్ మండలం లక్కవరం గ్రామానికి చెందిన జ్యోతి(36)తో 18 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. జ్యోతి అప్పుడప్పుడు తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేది. ఈ నెల 17న రాత్రి తీవ్రమైన కడుపునొప్పి లేవడంతో భరించలేక ఎలుకల మందు తాగింది. తెల్లవారు జామున నురగలు కక్కుతూ అపస్మారక స్థితికి చేరుకున్న జ్యోతిని భర్త గమనించి హుజూర్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించాడు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 19న హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. తల్లి లక్ష్మి శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

I. ABDUL SATTAR, S/o. Abdul Jabbar (Old Name), R/o. H.No.8-1-970 CS1, Sathish Nagar, Nalgonda Town & Dist, Telangana, I have changed my name as ABDUL SATHAR MAHMAD, S/o.Abdul Jabbar (New Name).

NLG -

CHANGE OF NAME

I. JELLA RENAIAH, S/o. NARAIAH (Old Name), R/o. H.No.1-04, Thurupupally (V), Devarakonda (M), Nalgonda (Dist), I have changed my name as JELLA RENU GOUD, S/o.NARAIAH (New Name).

NLG -

డాక్యుమెంట్స్ పోయినది

సిలివేరు హేమలత, W/o. సిలివేరు జ్ఞానేశ్వరగిరి, R/o.నార్కట్‌పల్లి గ్రామము & మండలము, నల్లగొండ జిల్లా, నాకు సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఒరిజినల్ డాక్యుమెంట్ No.11104/2006, 984/1981, 517/1989, 22BKIV/2008, (సర్వే నెం.125,126) గలవి నేను నార్కట్‌పల్లిలో బైక్‌పై ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర॥9848083954.

NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మీరు "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (పాత బస్టాండ్ ప్రక్కన), నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మాడుగులపల్లి : 9182777630 | భువనగిరి : 9182777634
మిర్యాలగూడ : 9182777059 | చౌటుప్పల్ : 9182777635 | రామన్నపేట : 9182777630

పరిశుభ్రతపై అవగాహన అవసరం

● జడ్పీ సీఈఓ అప్పారావు

స్వచ్ఛతా హీ కార్యక్రమంలో భాగంగా చివ్వెంల సబ్ హెల్త్ సెంటర్‌లో మొక్క నాటుతున్న జడ్పీ సీఈఓ అప్పారావు

హుజూర్‌నగర్‌లో పారిశుధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న బృందం

చివ్వెంల, సెప్టెంబర్ 20 : పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జడ్పీ సీఈఓ అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని హెల్త్ సబ్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛతా హి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు రోగాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలని, విధిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని చెప్పారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. హెల్త్ సబ్ సెంటర్‌లో మొక్క నాటి, ఆరోగ్య సిబ్బందితో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో డీపీఓ నారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, డీఈ శ్రీనివాస్, ఎస్‌బీఎం నరేందర్‌రెడ్డి, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి కుసుమ, ఏపీఓ నాగయ్య, ఈసీ జ్యోతి, టీఏ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి వైద్య సేవలు

హుజూర్‌నగర్ : పట్టణ మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్యం, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష, డాక్టర్లు పుష్పలత, కల్యాణి, సీహెచ్ఓ పద్మ, మున్సిపల్ అధికారులు రంగారావు, అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా -2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఫ్రీడమ్ పార్కులో ఒక మొక్క అమ్మ పేరు మీద అనే నినాదంతో మొక్క నాటి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు అధికారులు, ఆర్పీలు, స్థానికులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

మఠంపల్లి, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ రామ్ నరేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈ నెల 21న ఉదయం 10 నుంచి 4గంటల వరకు స్థానిక మోడల్ స్కూల్‌లో దరకాస్తులను ప్రిన్సిపాల్‌కు అందించాలని సూచించారు. టీజీటీ హిందీ, పీజీటీ మ్యాథ్స్, పీజీటీ ఇంగ్లిష్ పోస్టులకు గాను పీజీతో పాటు బీఈడీ ఉండాలని చెప్పారు. టీజీటీకి బీఈడీ ఉండాలని పేర్కొన్నారు. 23వ తేదీ వరకు డెమో ప్రాతిపదికన ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. వివరాలకు 94933 67012 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉచిత వైద్య శిబిరం

పాలకవీడు, సెప్టెంబర్ 20 : మండలంలోని భవానీపురంలో గల దక్కన్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మాక్స్‌కేర్ దవాఖాన ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ ఆవరణలో గల స్కూల్ ఆడిటోరియంలో నిర్వహించిన శిబిరంలో 300 మందికి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని దక్కన్ వీపీ శ్రీనివాస్‌రాజు, సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు తెలపారు. మందులు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పండుగ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 20 : మండలంలోని జానల్‌దిన్న గ్రామంలో ముత్యాలమ్మ పండుగను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని ప్రదక్షిణలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

ప్రథమ బహుమతి అందుకుంటున్న విద్యార్థిని మేఘన

జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీల్లో జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి ప్రథమ బహుమతి

అర్వపల్లి, సెప్టెంబర్ 20 : జిల్లా కేంద్రంలో ఎయిడ్స్‌పై శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టర్ డ్రాయింగ్ పోటీల్లో అర్వపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న మేఘనకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, పీడీ మల్లేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

తిరుమలగిరిలో వర్షం

తిరుమలగిరి, సెప్టెంబర్ 20 : మండల కేంద్రంలో శుక్రవారం గంటకు పైగా వర్షం కురిసింది. దీంతో స్థానిక తెలంగాణ చౌరస్తాలో వరద నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. 5,7, 3, 4 వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పోవడంతో చిన్నపాటి వర్షానికే నీరు నిలుస్తుంది.

తాసీల్దార్ ఎదుట 10 మంది బైండోవర్

నూతనకల్, సెప్టెంబర్ 20 : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో వినాయకుడి నిమజ్జనంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన 10 మందిని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ మహేంద్రనాథ్ శుక్రవారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఐదుగురిని బైండోవర్ చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న తాసీల్దార్, ఎంపీడీఓ, హెచ్ఎం, పీఈటీలు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : తాసీల్దార్

చిలుకూరు, సెప్టెంబర్ 20 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తాసీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను శుక్రవారం వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీమ్ షరీఫ్, కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎజాజ్ బాబు, జీహెచ్ఎంలు గుజ్జల నరసింహారెడ్డి, రామిరెడ్డి, గురవయ్య, జనపనేని రామారావు, సైదయ్య, సీతారారెడ్డి, పీఈటీలు, బ్రహ్మారెడ్డి, రేణుక, శోభన్‌బాబు, మట్టయ్య పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనాలి : ఎంపీడీఓ

నూతనకల్ : ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఎంపీడీఓ సునీత అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో అండర్-17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎంపీఓ శశికళ, ఎంఈఓ రాములునాయక్, పీఈటీలు సమత, కల్పన, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి : మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ

తిరుమలగిరి : క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచి సోదర భావాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం ఎస్జీఎఫ్ క్రీడలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిప్రసాద్, ఎంఈఓ శాంతయ్య, హెచ్ఎం శ్రీనివాస్, పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా కోదాడ వాసి

కోదాడటౌన్, సెప్టెంబర్ 20 : మున్నూరు కాపు అపెక్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా కన్వీనర్‌గా పట్టణానికి చెందిన ఆవుల రామారావు నియామకమయ్యారు. హైదరాబాద్‌లోని అపెక్స్ కౌన్సిల్ గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులకు నియామక పత్రం అందించారు.

సారా పట్టివేత

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 20 : మఠంపల్లి మండలం కొత్తతండాకు చెందిన బాణోత్ లాలు, నాగులు బైక్‌పై 16లీటర్ల సారా తరలిస్తుండగా శుక్రవారం పోలీసులు దాడులు జరిపి పట్టుకున్నారు. అదే విధంగా చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన శేషం రామకృష్ణ జగ్గయ్యపేట నుంచి బైక్‌పై 35కేజీల బెల్లం తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని బెల్లంతో పాటు వాహనాన్ని సీజ్ చేశారు. ఈ మేరకు ఇరువురిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జునరెడ్డి తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు జగన్మోహన్‌రెడ్డి, దివ్య, సిబ్బంది నాగరాజు, రవి కుమార్ పాల్గొన్నారు.

గుంతలు పడి అధ్వానంగా మారిన కొత్తగూడెం రోడ్డు

రోడ్లు ఇలా.. ప్రయాణమెలా?

అర్వపల్లి, సెప్టెంబర్ 20 : ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని బీటీ, లింకు రోడ్లు ఎక్కడికక్కడ దెబ్బతిన్నాయి. ఎప్పటి నుంచో రోడ్లన్నీ గుంతల మయంగా మారగా.. ఇటీవల వరదలకు పూర్తిగా ధ్వంసమయ్యాయి. తిమ్మాపురం, సంగెం, అర్వపల్లి, కొత్తగూడం రహదారులు గుంత లు పడి కంకర తేలడంతో ఈ రూట్లలో ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని వాహనదారులు అం టున్నారు. ఈ దారుల్లో బీటీ రెన్యూవల్‌కు నిధులు మంజూరైనా.. పనులు చేపట్టడంలో తీర్ర జాప్యం నెలకొంటున్నది. అలాగే అర్వపల్లి-కాసర్ల పహాడ్, జాజారెడ్డిగూడం, తుంగగూడం వెళ్లే రోడ్లలో పెద్ద గుంతలు ఏర్పడి కంపచెట్లతో నిండి పోయాయి. ఇక లింకు రోడ్ల పరిస్థితి దారుణం. బొల్లంపల్లి, వేల్పుచర్ల గ్రామ పంచాయతీ రోడ్లు చినుకు పడితే బురద మడుగుల్లా మారి కనీసం నడువలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారుల సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పూర్తిగా ధ్వంసమైన తిమ్మాపురం-సంగెం రహదారి

ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతలను పూర్తి చేయాలి

● మంత్రులకు సీపీఐ, సీపీఎం వినతి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

చందంపేట, సెప్టెంబర్ 20 : ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎస్ఎల్‌బీసీని సందర్శించడానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వేర్వేరుగా సీపీఐ, సీపీఎం నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ఈ ప్రాంత రైతులకు సాగు, తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 2.20 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన పెండ్లిపాకల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని, ఈ ప్రాజెక్టు కింద 950 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించి పనులు చేపట్టాలన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు నెల్లికంటి సత్యం, ఉజ్జిని యాదగిరిరావు, రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, సీపీఎం నాయకులు సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, అయిలయ్య, మల్లేశం, బండ శ్రీశైలం, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

● బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 20 : కులగణన జరిపిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, సంఘం గౌరవ సలహాదారుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్ఓ రాజ్యలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, మునాస ప్రసన్న, అల్లివేణు, బక్కతట్ల వెంకన్న, కీర్తి శ్రీనివాస్, ముత్యాలు, అజయ్, సతీశ్, నాగరాజు, భరత్, సదాశివ , రమేశ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

దేవరకొండలో ర్యాలీ

చందంపేట(దేవరకొండ) : కుల గణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింపల్లి శ్రీనివాస్ గౌడ్, చొల్లేటి భాస్కరాచారి, రాజారావు, చంద్రమౌళి, రజిత, బ్రహ్మచారి, శ్రీనివాసులు, వెంకట్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్ 20 : మండలంలోని కోనమేకల వారి గూడెం ప్రాథమిక పాఠశాల టీచర్ చైతన్య అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్షులు శ్రీనువాస్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికు వినతి పత్రం అందజేశారు. ఇక్కడి నుంచి కనగల్ మండల పర్వతగిరికి అక్రమంగా బదీలి అయ్యారని, దాంతో ఇక్కడ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు వెంకటయ్య, సైదులు, రాంబాబు తదితరులు ఉన్నారు.

జమిలి ఎన్నికల విధానం సరైంది కాదు : సీపీఐఎం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 : జమిలీ ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం సరైంది కాదని సీపీఎం జిల్లా సభ్యుడు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. స్థానిక ఆ పార్టీ సమావేశంలో శుక్రవారం పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు జమిలీ ఎన్నికలు సరైంది చెబుతున్నా మోదీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న, దండు రవి, అర